తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం
19 సెప్టెంబర్ 2026

పేజీలు : 8



Follow :



## నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలకు అనుమతి ఇవ్వాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి);** జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ (డీఐపీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం నిర్వహించారు.ముందుగా టీజీ ఐ పాస్, టీ ప్రైడ్ కింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, అనుమతి కోసం ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఏ ఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు.టీజీ ఐ పాస్ కింద 44, టీ ప్రైడ్ కింద 83 దరఖాస్తులకు అనుమతులు జారీ అయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అనుమతులు జారీ చేయాలని సూచించారు. ఇట్టి సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజీవ్ కుమార్,

మిగతా 2లో

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెస్టివల్ కు ఎంపికైన అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థులు

### సైన్స్ జీవితంలో ఒక భాగం, చాలా ప్రభావితం చేస్తుంది

### సైన్స్ ద్వారా నూతన విషయాలు, జీవన విధానం తెలుసుకోవచ్చు

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**

విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య ద్వారా చాలా విషయాలు చర్చించవచ్చని, పలు పోటీ పరీక్షలకు సైతం ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సైన్స్ ద్వారా విద్యార్థులకు ఎన్నో విషయాలు ప్రధానంగా పరిశోధనాత్మకంగా వ్యవహరించడానికి చాలా ఉపకరిస్తుందని దాని లోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా తెలుసుకోవడం ద్వారా సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని, నూతన విషయాలను

వార్తా లోపలి పేజీలో





## ప్రభుత్వం ఏర్పడి మూడేళ్ళయినా నిధులు శూన్యం

- అర్బన్ సమస్యలపై అనేకసార్లు లేఖలు అందజేశా
- అసెంబ్లీలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనంసాక్షి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా ప్రత్యేక నిధులు విడుదల కాలేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్పై ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి మూడు సార్లు లేఖలు ఇచ్చినా స్పష్టత లేదన్నారు. కళాభారతి, మాధవనగర్ బ్రిడ్జి పనులకు బిల్లులు చెల్లించలేక కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారన్నారు.అలాగే నిజామాబాద్ బస్టాండ్ పరిస్థితి మండల కేంద్రం బస్టాండ్లా ఉందని, దీని అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సహా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందని విమర్శించారు. ఇక జీజీహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిపై గతంలో సమీక్షలు జరిగినా పరిస్థితుల్లో మార్పు లేదన్నారు.ప్రధానంగా ఆసుపత్రి మార్చురీలో ఫ్రీజర్లు లేక దుర్వాసన వస్తోందని, జనరల్ వార్డుల్లోనూ సమస్యలు ఉన్నాయన్నారు. ఆందోళన. 800 మంది విద్యార్థులకు ఒక బాలికల ప్రభుత్వ పాఠశాల ( పబ్లిక్ స్కూల్ ) ఏర్పాటు ప్రతిపాదన చేసినా నిజామాబాద్లో ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా పేర్చలేదని విమర్శించారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)

భక్తి శ్రద్ధలతో వేములవాడలో ఈ నెల 23 న వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ రాజన్న ఆలయ గుడి చెరువు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్,పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి పరిశీలించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడలో మొత్తం 311 గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలన్నారు. ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలన్నారు. వినాయక నిమజ్జనానికి కావలసిన,స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు,అగ్ని మాపక శాఖ అధికారులు సేవలు అందించాలని,పారిశుధ్య పనులు చేయించాలని,క్రేన్లు అందుబాటులో పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో గుడి చెరువు బండ్ పార్క్ ను దాదాపు రూ 12 కోట్లతో అద్భుతంగా,ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారని,ఇటీవల మంత్రులు ప్రారంభించారని గుర్తు చేశారు. వేములవాడ పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివస్తున్నారన్నారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపు నిచ్చారు.వారి వెంట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు,తహసీల్దార్ జయంత్, మున్సిపల్ కమిషనర్ లోకేష్ పాల్గొన్నారు.



## వైద్య సేవలతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

### ముత్యంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (ఏఏఎం సెంటర్)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి అవసరమైన వైద్య సేవలు, మందులు అందేలా బాధ్యతతో పనిచేయాలని తెలిపారు.

ఆస్పత్రి ప్రాంగణంతో పాటు స్టోర్ రూమ్ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వైద్య సేవలు అందించే ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆస్పత్రి పరిసరాలు స్వచ్ఛంగా, ఆహ్లాదకరంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఔషధాల నిల్వలను క్రమం తప్పకుండా పరిశీలించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందు బాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

వార్తా లోపలి పేజీలో

# ప్రజాజీవితమే తన లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి) విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించి విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్, సూరదేవరాజులు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఎంపీపీగా, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా, జిల్లా స్థాయి పార్టీ నాయకుడిగా, రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా వివిధ హోదాల్లో ప్రజలకు సేవలందించారన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినా పట్టువిడవకుండా ప్రజల మధ్యే ఉంటూ ప్రజాజీవితాన్నే తన జీవితంగా భావించారని. అహర్నిశలు ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు.. 2004 లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల ప్రాంత అభివృద్ధికి అనేక నిధులు తీసుకురావడంలో కృషి చేశారని. అంచెలంచెలుగా ఎదిగి వేములవాడ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ధార్మిక క్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నారని, కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల నియోజకవర్గంలోని నేతన్నల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ బకాయిలు



ఇప్పించడంతో పాటు వారికి నిరంతరం పని కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నారని, ఆది శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మరిన్ని పదవులను చేపట్టాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆకునూరి బాలరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, కౌన్సిలర్లు ఆడెపు చంద్రకళ, కూరపాటి శ్రీశైలం, బొద్దుల శ్రీనివాస్, లింగంపల్లి గంగరాజు, రాగుల రాములు, వేముల దామోదర్, గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్య, నీలి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

రోగులకు మందులను సకాలంలో పంపిణీ చేయడంతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకంతో వచ్చేలా వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రోగితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఎంహెచ్ఓ వెంకట్, సర్పంచ్, స్థానిక వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం మండలంలో డీజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్ - 12 మంది బైండోవర్



గన్నేరువరం, సెప్టెంబర్ 18 (జనంసాక్షి): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గన్నేరువరం పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉత్సవాలు మరియు నిమజ్జన ఊరేగింపు సందర్భంగా డీజేలు వినియోగించరాదని మండలంలోని డీజే ఆపరేటర్లకు ఎస్సై జి. నరేందర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో డీజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గన్నేరువరం తహసిల్దార్ ఎదుట 12 మంది డీజే ఆపరేటర్లను బైండోవర్ చేశారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, సౌండ్ పరిమితులు పాటించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూభార తి రీ సర్వేకు ప్రజలు సహకరించాలి

## హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి

### చిన్న కోమటిపల్లిలో అవగాహన సదస్సు

ఇల్లందకుంట సెప్టెంబర్ 18 (జనంసాక్షి) భూభారతి రీ సర్వేకు ప్రజలు సహకరించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే భూభారతి సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి తెలిపారు. శుక్రవారం ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో భూ భారతి సర్వేపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామసభకు అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ మాడెడ్ల కుమారస్వామి ఉప సర్పంచ్ చెట్ల వినీత వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో జల కుమారి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ రావు కరీంనగర్ తాహసిల్దార్ ఇల్లంతకుంట మనోజ్ కుమార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే హుజురాబాద్ గాజుల వెంకటరత్నం ఇల్లంతకుంట మండల గిర్దావర్ రంజిత్ రెడ్డి మండల సర్వేయర్ గాలి సత్యనారాయణ శ్రీమతి రవళిక ఏఈఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కోమటిపల్లి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే లో అందరూ రైతులు పాల్గొని కాస్తూ కబ్జాలో ఉండే దున్నుతున్న భూమిని కొలతలు సరి చూసుకోవాలని తెలిపారు. తద్వారా మీ భూమి కి సంబంధించి ఉన్నటువంటి సమస్యలన్నీ తీర్చుటకు ఒక మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భూభారతి కొత్త చట్టం ప్రకారం మళ్లీ సర్వే జరుగుతున్నందున రైతులందరూ సమన్వయ పరచుకొని సర్వే టీమ్ కు మీరు సహకరించి నట్లయితే పూర్తిస్థాయి సర్వే నిర్వహించి క్యూ ఆర్ కోడ్ కలిగిన ల్యాండ్ పార్సల్ మ్యాప్ మీకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తదుపరి మీకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అట్టి సమస్యలను రాత పూర్వకముగా అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించుట కు చాలా వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలకు అనుమతి ఇవ్వాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

స్టేట్ ఫైనాన్స్ కమిషన్ బీఎం అనిల్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, కమర్షియల్ ట్యాక్స్ అధికారి కిరణ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎన్ పీడీసీఎల్, టీజీఐఐసీ, పీసీబీ అధికారులు శ్రీనివాస్, విక్రమ్, కనకజ్యోతి, డీటీసీ పీఓ అన్వార్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై వస్తున్న కల్పిత పుస్తక కుట్ర దారుల పై కేసులు నమోదు చేయాలి

## ఆవారా ప్రసాద్ ను తెలంగాణ నుంచి బహిష్కరించాలి

### ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) : ఆవారా ప్రసాద్ ను తెలంగాణ నుంచి బహిష్కరించాలని, అలాగే అంబేద్కర్ పై తీసుక వస్తున్న కల్పిత అక్రమ అవాస్తవ, చట్ట వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక పుస్తక ప్రచురణ కుట్ర దారులను ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టుకొని కుట్ర దారుల పై కేసులు నమోదు చేయాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని కోర్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ ఒక హిమాలయ శిఖరం అన్నారు. దాన్ని ముట్టుకున్న వాళ్ళు దాని కింద సమిధులు అయిపోతారని అన్నారు. అంబేద్కర్ ఒక మహాసముద్రం దాంతో పరిష్కారాలు ఆడితే కాలగర్భంలో కలిసిపోతారని, అంబేద్కర్ పై ఎన్ని కుట్రలు చేసిన కుట్రలన్నీ విఫలం అయిపోతాయని తెలిపారు. కుట్రల సూత్రధారులను, పాత్రధారులను వెంటనే గుర్తించి వారి పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు తార్చారం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. అంబేద్కర్ వాదులు అందరూ మహా పోరాటానికి సిద్ధం కావాలని అయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో గజ్జల ఆనందరావు, కొంపల్లి రవీందర్, సిగిరి శ్రీధర్, నల్లాల కనకరాజు, గోస్కి అజయ్, కల్లేపల్లి శంకర్, కుతాడి శివరాజు, కుక్కల లక్ష్మి రాజం, గొర్రె రాజయ్య, గాదం రవి, గండి రాజేశ్వర్, తంగేళ్ళ కిరణ్, తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ తోట శ్రీనివాస్

రాఘవపేట, సెప్టెంబర్18 (జనంసాక్షి) రాఘవపేట గ్రామంలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ దుస్తులను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి దుస్తులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సర్పంచ్ తోట శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రమణ, మధుబాబు, శేఖర్, నరేష్ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

వీణవంక సెప్టెంబర్ 18(జనంసాక్షి) వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలోశుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గ్రామంలో మొక్కలను నాటి,



గ్రామపంచాయతీలో సీసీ కెమెరాలను, వీణవంక పోలీస్ స్టేషన్‌లో చిల్డ్రన్ పార్కును ఘనంగా ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యటించారు. కార్యక్రమాలలో భాగంగా కోర్కల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మత సామరస్యానికి ప్రతీకగా పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతిష్టించిన గణేశుని టెంకాయ కొట్టి దర్శించుకున్నారు. కోర్కల్ గ్రామపంచాయతీ లో గ్రామస్తుల సహకారంతో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను, సిపి గౌస్ ఆలం, హుజురాబాద్ ఏసిపి మాధవి, గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ -అనిల్, ఉప సర్పంచ్ ఐలయ్య లు ఘనంగా ప్రారంభించారు. పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో స్వామి కంటి దావఖాన జమ్మికుంట వారు రోగులను పరీక్షించి, సిపి చేతుల మీదుగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలు ఉద్దేశించి సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ..గణపతి నిమజ్జన శోభాయాత్రను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. వీణవంక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన చిల్డ్రన్ పార్కును, వీణవంక గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన- రాజేంద్ర ప్రసాద్ తో కలిసి సిపి గౌస్ ఆలం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీణవంక, కోర్కల్ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్, దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్, మండల సీనియర్ నాయకుడు మేకల ఎల్లారెడ్డి, హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ పులి వెంకట్, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతికుమార్, ఏ ఎస్ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కొమురయ్య, కానిస్టేబుల్ శ్రీధర్, రవి, రాజ్ కుమార్, ప్రణయ్, కోమల్ రెడ్డి, కోర్కల్ పాఠశాల, శిశు మందిర్ పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆయా గ్రామాల గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంసీలో పైలట్ ఏజెన్సీలను రద్దు చేయండి..

**- కమిషనర్‌కు ఏఐటీయూసీ వినతీపత్రం..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 డివిజన్లలో మున్సిపల్ అధికారులు పైలట్ ఏజెన్సీలను ఏర్పాటు చేసి, గత 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ర్యాగ్ పిక్కర్లను ఇతర డివిజన్లకు పంపడం సరైన విధానం కాదని, వెంటనే పైలట్ ఏజెన్సీలను రద్దు చేసి ఆ డివిజన్లలో ర్యాగ్ పిక్కర్లను కొనసాగించాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చామని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రామగుండం యూనిట్ కార్యదర్శి ఎంఏ గౌస్ పేర్కొన్నారు.గురువారం వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా రామగుండం కార్పొరేషన్‌లోని 34,49,51,52, 60 డివిజన్లలో ఇంటింటి చెత్త సేకరణ చేసే కార్మికులను పైలట్ ఏజెన్సీలతో పాటు ఓనర్ పేరుతో 7 డివిజన్లలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, అక్కడ పనిచేస్తున్న కార్మికులను ఇతర డివిజన్లకు మార్చడం వల్ల వారు అనేక ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఉపాధి కింద నెలకు రూ. 4వేల ఇంటి యజమానుల నుండి ఇంటికి రూ.50 చొప్పున పొందుతూ జీవనం సాగిస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన కార్మికులపై మానసిక దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఓనర్–కమ్–డ్రైవర్ విధానాన్ని రద్దు చేయాలని,పాత పద్ధతిలో ఏ డివిజన్ కార్మికులను ఆ డివిజన్‌లోనే కొనసాగించాలని,ఔట్ సోర్సింగ్ జవాన్లు (సూపర్ వైజర్లు) మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ, రాజకీయ పలుకుబడి ఉందని బెదిరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తదితర అంశాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.చెత్త సేకరణ కార్మికులు కూడా సమాజంలో భాగమేనని, వారి ఆకలి, ఆర్తనాదాలను అర్థం చేసుకోవాలని, సభ్యత, సంస్కారం లేకుండా దళితులపై అసభ్యకరంగా మాట్లాడే విధానాలు కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు వెనుకాడమని, జరగబోయే పరిణామాలకు ఆర్ఎంసీయే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా కాశీ గంగా హారతి..

గోదావరిఖని, జనంసాక్షి :
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక జీఎం కాలనీ 'టీమ్ 505209' యువత ఆధ్వర్యంలో కాశీ గంగా హారతి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రపంచ ప్రసిద్ధి చెందిన కాశీ క్షేత్రంలో గంగా నదికి నిర్వహించే హారతిని అందించే వారిచే గోదావరిఖనిలోని వినాయకుడి సన్నిధిలో ప్రత్యేకంగా నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గంగా హారతి సమయంలో భక్తులు ఆధ్యాత్మిక భావనతో మంత్రముగ్ధులయ్యారు.ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమానికి అర్చన–సంతోష్‌రావు అంబటి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అలాగే వాహిని షాపింగ్ మాల్ వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, కార్పొరేటర్ నెలకంటి రాము తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు అభిప్రభ, వైభవ్, బబ్లూ పటేల్, శశి, నీలపు పండు, పవన్, సాయి చిన్ని, ఈశ్వర్, శశాంక్ తదితరులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న టీమ్ 505209 సభ్యులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.



# సింగరేణి గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని..

**డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌కు కార్మిక సంఘాల వినతిపత్రం..**

గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణిలో గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ)కి రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తి కావడంతో తిరిగి గుర్తింపు సంఘం ఎన్నికలు (ట్రేడ్ యూనియన్ ఎలక్షన్స్) నిర్వహించాలని..ఎన్నికలు జరిగే వరకు అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు సమాన ప్రాధాన్యత..హోదా ఇవ్వాలని అభ్యర్థించారు. కాలపరిమితి వివరాలు ఈ విధంగా గతంలో రహస్య బ్యాలెట్ ద్వారా 27.12.2023 న కార్మిక సంఘాల ఎన్నికలు జరిగాయి.ఎన్నికల ఫలితాల ప్రకారం గుర్తింపు పొందిన యూనియన్ హోదా లేఖలు 09.09.2024న అందాయి.డిసెంబర్ 2023లో ఎన్నికలు జరిగి రెండేళ్లకు పైగా కావడం, అలాగే గుర్తింపు లేఖ ఇచ్చిన తేదీ నుంచి లెక్కించినా రెండేళ్ల గడువు 8 సెప్టెంబర్ 2026 నాటితో పూర్తయింది.ప్రధాన డిమాండ్లు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రాతినిధ్యం కొనసాగేందుకు తక్షణమే సింగరేణిలో కొత్త ఎన్నికల నిర్వహణకు చర్యలు ప్రారంభించాలి.కొత్త ఎన్నికలు పూర్తయి ఫలితాలు వచ్చే వరకు అన్ని రిజిస్టర్డ్ యూనియన్లను సమానంగా చూడాలని,యాజమాన్యం నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు అన్నింటికి ఆహ్వానించాలని వినతీపత్రంలో విజ్ఞప్తి చేశారు.వినతీపత్రంలో ఇచ్చిన వారిలో కార్మిక సంఘాల నాయకులు టీబీజీకేఏస్ నుంచి మిర్యాల రాజిరెడ్డి, సీఐటీయూ నుంచి తుమ్మల రాజారెడ్డి, హెచ్ఎంఎస్ నుంచి రియాజ్ అహ్మద్, కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌సీకేఎంఎస్, జీఎల్‌బీకేఏస్, టీఎస్‌యూఎస్, ఎస్‌జీకేఏస్, ఎస్‌సీఎల్‌యూ, టీజీబీకేఏస్, ఎస్‌జీబీకేఏస్, పీటీఎస్‌కేఏస్, ఎస్‌డీఈపీఓ, టీఆర్ఎస్‌కేఏస్ తదితర సంఘాల నాయకులు వినతీపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.



**ఈ నెల 17కు కేసు వాయిదా..**
గుర్తింపు సంఘ కాలపరిమితి ముగిసినందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని టీబీజీకేఏస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్ మొదటి విచారణ 2 తేది నుండి 17కు వాయిదా పడగా, తిరిగి గురువారం విచారణకు బెంచ్ మీదికి వచ్చింది.ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ నుంచి లాయర్ హాజరై సమయం కోరడంతో, కేసును వాయిదా వేయగా సెప్టెంబర్ 28 (సోమవారం)కు తిరిగి బెంచ్ మీదకి విచారణకు రానున్నదని రాజిరెడ్డి తెలిపారు.

## సింగరేణి కళాకారులకు సంగీత వాయిద్యాలను అందించండి..

**- సింగరేణి జీఎంలకు కళాకారుల వినతీ..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగ కళాకారులు తమకు సంగీత వాయిద్యాలను అందించాలని కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్‌లో డైరెక్టర్–పా ఏ.సునీల్‌కుమార్‌కు, జీఎం (పర్సనల్) కిరణ్ కుమార్, జీఎం (వెల్ఫేర్) అజయ్‌కుమార్‌కు వినతీ పత్రాలను అందించారు.క్రీడాకారులకు అన్ని పరికరాలను అందిస్తున్న యాజమాన్యం కళాకారులకు క్రీడాకారులకు ఇచ్చినట్టుగా కల్చరల్ కిట్లను అందించడంలేదన్నారు.గత 30 సంవత్సరాలుగా కళాకారులు ఎన్నిసార్లు యాజమాన్యానికి వినతి పత్రాలు అందించినప్పటికీ ఎలాంటి సంగీత వాయిద్యాలను అందజేయడం లేదని, క్రీడాకారులకు అన్ని క్రీడా పరికరాలను అందజేస్తూ కళాకారులను మాత్రం యాజమాన్యం చిన్నచూపు చూస్తున్నదని ఇది చాలా బాధాకరమైన విషయమని పలువురు కళాకారులు తమ ఆవేదనను జీఎంలకు విన్నవించుకున్నారు. సింగరేణిలో పనిచేస్తూ సింగరేణి దే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గణతంత్ర దినోత్సవం పంద్రాగస్టు లతోపాటు ప్రతి సంవత్సరం నిర్వహించే రక్షణ వారోత్సవాలలో తమ యొక్క కళారూపాలతో నృత్యాలతో పాటలతో ఉద్యోగులను చైతన్య పరుస్తూ వస్తున్నామని తెలంగాణ ఆవిర్భావంలో కూడా సింగరేణి కళాకారులు పాల్గొని రాష్ట్ర ఏర్పాటుకు పాటు పడ్డారని సంస్థ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన టెలిఫిలిం లలో కూడా నటించామని,కోల్ ఇండియా కల్చరల్ పోటీలలో బంగారు పతకాలను సాధిస్తూ సింగరేణి కీర్తిపతాకాన్ని ఎంతో ఎత్తుకు ఎగురవేస్తున్నామని అన్నారు.కల్చరల్‌కు సపరేటు పండును కేటాయించి కళాకారులకు వాయిద్య పరికరాలను అందజేయాలని, దీని ద్వారా నూతన కళాకారులు ఎదగడానికి దోహదపడుతుందని కళాకారులు జిఎంలను అభ్యర్థించినారు.పది రకాల సమస్యలను వినతి పత్రంలో పొందుపరిచా మన్నారు. సమస్యలను విన్న జీఎంలు సానుకూలంగా



స్పందిస్తూ ఇప్పటికే ఏరియా వైజ్‌గా స్పోర్ట్స్ ఫండ్‌ను కేటాయించడం జరిగిందని, అన్ని ఏరియాల జీఎంలకు సింగరేణి కళాకారులకు సంగీత వాయిద్య పరికరాలను అందించే విధంగా మళ్లీ సూచనలు చేస్తామని వారు తెలిపారు. అందుకు సింగరేణి ఉద్యోగ కళాకారులు జిఎంలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియ జేసినారు. సింగరేణి ఉద్యోగ కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణయ్య, ప్రధాన కార్యదర్శి కాతం శ్రీనివాస్, కోశాధికారి పొన్నాల శంకర్, సహాయ కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్,కార్పోరేట్ కొత్తగూడెం కళాకారులు కోరం సతీష్, జి.భాస్కర్, నమిండ్ల వెంకటేశ్వర్లు, వామనాచారి, మహమ్మద్ జానీ, వెంకటేశ్వరరావు, ఖాజా మొయినుద్దీన్ వినతీపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు, ఓపీ, ఐపీ సేవలు, సర్జరీలు, ప్రసవాల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 1,500 నుంచి 1,600 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తున్నందున, ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఇన్‌పేషెంట్ సేవలను కూడా మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలో చేపట్టిన పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**సర్జరీలు, ప్రసవాల సంఖ్య పెంచాలి..**
గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పరిధిలో సర్జరీల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వైద్య కళాశాల అందుబాటులో ఉండటంతో అన్ని విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారని, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకొని క్రమం తప్పకుండా సర్జరీలు నిర్వహించేలా చూడాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య నిపుణుల సేవలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి..**
ఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీ బ్లాకేజీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిరంతరం పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని తెలిపారు.నూతన ఆసుపత్రి భవనం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి..
85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అవసరమైన అంతర్గత రహదారులు,లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్‌టీపీ సమీపంలో అవసరమైన లెవలింగ్ పనులను చేపట్టి,ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్య సిబ్బందికి రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ఆర్ఎంఓ డాక్టర్ కృపబాయి, టీజీఎంఐడీసీ ఏఈ విక్రమ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

**◆ ఆసుపత్రి పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ◆ ఓపీ, ఐపీ సేవ..సర్జరీలు, ప్రసవాల సంఖ్య పెంచాలి.. ◆ ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.. ◆ 85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అంతర్గత రహదారులు,లైటింగ్ ఏర్పాటు చేయాలి.. ◆ రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష..**

# చెరువులు కుంటల పరిరక్షణ కోసం మరో ఉద్యమం

- పార్టీలకతీతంగా పోరాడుదాం-ప్రభుత్వ ఆస్తులను కాపాడుదాం
- ఇరిగేషన్ రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా సర్వే నిర్వహించాలి
- రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మున్సిపల్ లో తీర్మానం
- మున్సిపల్ పరిధిలోని 14 చెరువుకుంటలపై సర్వే చేయాలి
- అధికారులను మంత్రులను కలిసి వివరిస్తాం
- భూ కబ్జాలపై గల మెత్తిన గాజుల,ఉట్ల
- బఫర్ జోన్, ఎఫ్ టీ,ఎల్ భూములను గుర్తించాలి
- అవసరం అయితే హైకోర్టులో రిట్ వేస్తాం
- విలేకర్ల సమావేశంలో కౌన్సిలర్లు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా మున్సిపల్ లో చెరువులు కుంటలను పరిరక్షించాలని తీర్మానం చేసి జిల్లా కలెక్టర్కు పంపినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు,ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం గాజుల రాజమల్లు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో దాదాపు 14 చెరువు కుంటలు ఉన్నాయని, వాటి విస్తీర్ణం తగ్గిపోయి,కబ్జాకు గురి కావడంతో త్రాగునీటికి సాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు కుంటల ,కబ్జా భూములను పరిరక్షించేందుకు అన్ని పార్టీలను కలుపుకొని అఖిలపక్షంగా ఏర్పాటై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టుతున్నామని స్పష్టం చేశారు.సుల్తానాబాద్ పెద్ద చెరువుతోపాటు మున్సిపల్ పరిధిలోని మిగతా కుంటలన్నీ, శిఖం భూములు అన్యక్రాంతం జరిగాయని ఆరోపించారు.చెరువుకుంటల భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా కొనసాగిస్తున్నారని తద్వారా ప్రభుత్వ ఆస్తులు మాయమై పోతున్నాయని స్పష్టం చేశారు. చెరువు కుంటల కబ్జా భూములను సర్వే చేసేందుకు ఇరిగేషన్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు సహకరించి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. తాము కొనుగోలు చేసిన భూమికి ఎఫ్ టీ,ఎల్(ఫుల్ ట్యాంక్ లెవెల్) తో పాటు బఫర్ జోన్ గుర్తించాలని సంబంధిత ఇరిగేషన్ ఇన్చార్జి డి ఈ కుమార్ కు విన్నవించగా నిర్లక్ష్యంగా మాట్లాడారని, డబ్బులు లేనిదే ఏ పనులు కావడం లేదని ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో రెవెన్యూ ఇరిగేషన్ ముఖ్యపాత్ర పోషించాలని, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత వారికి ఉంటుందని, కానీ నేడు ప్రభుత్వ అధికారులు డబ్బులు లేనిదే ఏ పనులు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం లక్షలాది రూపాయల జీతాలు ఇస్తూ ప్రజలకు చేయాల్సిన పనులలో నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు విస్తీర్ణం దాదాపు 217 ఎకరాల 13 గుంటలు ఉండగా, ఇప్పుడు దాదాపు 90 ఎకరాలకు తగ్గిందని, మిగతా చెరువు శిఖం భూమి కబ్జాకు గురి అయ్యిందని, అట్టి భూమిని కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, సర్వే చేయించి హద్దులు నిర్ణయిస్తామని గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, వేగోళం అబ్బయ్య గౌడ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోని కలవాని కుంట సర్వేనెంబర్ 4 23లో, 6 ఎకరాల 12 గుంటల విస్తీర్ణం ఉందని, గోపాల్ రావు కుంట సర్వేనెంబర్ 558లో ఆరు ఎకరాల 02 గుంటలు, తుత్తు ర్ల కుంట సర్వేనెంబర్ 52 2,లో 9 ఎకరాల 07 గుంటలు, పద్మనాభుని కుంట సర్వేనెంబర్ 518,519, లో, 9 ఎకరాల 12 గుంటలు, మర్రికుంట సర్వే నంబర్ 542లో, 13 ఎకరాల 31, భూమయ్య కుంట సర్వేనెంబర్ 794లో, 06 ఎకరాలు, చంద కుంట సర్వే నంబర్ 690లో, 15 ఎకరాల 14 గుంటలు, నరసయ్య కుంట సర్వేనెంబర్ 766లో, 06 ఎకరాల 11 గుంటలు, మాలకుంట సర్వే నంబర్ 874లో, 08 ఎకరాల 29 గుంటలు, కుమ్మరి కుంట సర్వేనెంబర్ 874లో, 08 ఎకరాల 29 గుంటలు,బ్రాహ్మణ కుంట సర్వేనెంబర్ 871లో, 32 ఎకరాల 29 గుంటలు, నాగయ్య కుంట సర్వేనెంబర్ 781లో, 10 ఎకరాల 11 గుంటలు, అబ్దుల్ రహమాన్ కుంట సర్వేనెంబర్ లో, 07 ఎకరాల 21 గుంట విస్తీర్ణం కలిగి ఉన్నాయని అన్ని చెరువులు కుంటలు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములన్నింటిని పరిరక్షించేందుకు దృఢ సంకల్పంతో, ముందుకెళ్తున్న మాకు అన్ని వర్గాల సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.సంబంధిత మంత్రులతోపాటు సంబంధిత అధికారులను ప్రజా ప్రతినిధులను కలిసి వినతిపత్రం అందజేస్తామని, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, వేగోళం అబ్బయ్య గౌడ్ స్పష్టం చేశారు.ఒకవేళ కాలయాపన జరిగితే అవసరం అయితే హైకోర్టులో రిట్ వేస్తామని,స్పష్టం చేశారు.విలేకర్ల సమావేశంలో కౌన్సిలర్లు గాజుల రాజమల్లుతోపాటు,ఉట్ల వరప్రదీప్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకులు గాదాసు రవీందర్,ఈర్ల శేఖర్, కల్వల ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ ఆర్ పై భాకం స్పెషల్ ఫోకస్

**- ఆరవ వార్డు ఎస్ ఐ ఆర్ ను పరిశీలించిన కౌన్సిలర్ భాగం సాయికిరణ్!!**

**- ఒక్క ఓటు మిస్ కావద్దు!! - బాకం సాయికిరణ్!!**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :**

ఆరవ వార్డులో ఒక్క ఓటు మిస్ కావద్దని సంబంధిత ఆరవ వార్డు బి ఎల్ ఓ, జిపిఓలకు అధికారులకు ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆదేశించారు. గురువారం ఆరవ వార్డులో ఎస్ ఐ ఆర్ 2 నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఎస్ఐఆర్ పని విధానాన్ని కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాకం సాయికిరణ్ మాట్లాడుతూ, ఆరవ వార్డు ఎస్ ఐ ఆర్ 2 లో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఓటర్లకు ఫోన్ చేసి సంబంధిత డాక్యుమెంట్లు వివరాలను తెప్పించుకోవాలని సూచించారు. ఓటర్లకు స్వయంగా ఫోన్ చేసి మరీ! ఓటు హక్కును కోల్పోవద్దని త్వరగా సంబంధిత డాక్యుమెంట్లను బిఎల్ఓ తో పాటు అధికారులకు సమర్పించాలని సాయికిరణ్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది గొప్ప ఆయుధమని, అట్టి ఓటు హక్కు కోల్పోవద్దని, నోటీసులు తీసుకున్న ఆరవ వార్డు పరిధిలోని ప్రతి ఒక్క ఓటరు ఎస్ ఐ ఆర్ 2 కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ భాకం సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శంకర్, సీనియర్ కౌన్సిలర్లు, గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, బి ఎల్ ఓ సరోజని దేవి, తోపాటు జీపీఓలు మహేందర్ రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడిపల్లి శ్రీకాంత్,కొండ్ర ప్రణయ్, అరే పల్లి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గారు మీ వాటా ఎంత?

- రైతుకు అన్యాయం జరుగుతుంటే మౌనం ఎందుకు?
- ఇదేనా రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి
- రైతుల పక్షాన హైకోర్టు లో రిట్ ఫైల్ దాకలు
- త్వరలోనే సంబందిత డిపార్టుమెంట్లు అధికారులకు నోటీసులు
- కౌంటర్ దాఖలు చేయాలనీ ఆదేశాలు!!!



సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బిజెపి రాష్ట్ర నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పై మండిపడ్డారు.రైతులను నిలువు దోపిడీ చేసిన కొందరు సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లు, గోదాం నిర్వాహకులతో చీకటి ఒప్పందం చేసుకొని రైతులను నిలువు దోపిడీ చేస్తుంటే, ఆ ఇద్దరు ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు రైస్ మిల్లర్లు చేసిన అవినీతిలో ఎమ్మెల్యే విజయరమణారావుకు ఏమైనా వాటా ఉందా అంటూ ప్రశ్నించారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్లను వెనకేసుకొని కారులో ఎలా తిరుగుతారని ఎమ్మెల్యేను సురేష్ రెడ్డి ప్రశ్నించారు. వారి ఫైళ్లను పట్టుకొని సచివాలయం చుట్టూ ఎలా తిరుగుతారని అన్నారు. కొందరు రైస్ మిల్లర్ల అవినీతితో మిగతా రైస్ మిల్లర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే విజయ రమణారావు సమాధానం చెప్పాలని కోరారు. ఒక్కో క్వింటాలుకు రైతు 133 రూపాయల నుంచి 145 రూపాయల వరకు నష్టపోతున్నాడని ఆధారాలు బయటపెట్టారు. పెద్దపెల్లి నియోజకవర్గంలోనే వేలాదికి పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం పండిం ది అంటే రైతాంగం ఎంత నష్టపోయిందో మనకు అర్థం అవుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చినప్పటినుంచి, ఆ ధాన్యాన్ని సిఎంఆర్ కు తరలించే వరకు డబ్బులు అన్ని ఎఫ్.సీ.ఐ ఇస్తోందన్నారు. అలాంటిది హమాలీ ఖర్చు పేరుతో రైతుల దగ్గర క్వింటాలుకు 50 రూపాయలు వసూలు చేశారని, ఒక లారీకి అదనపుతూకం కింద 40,000 వరకు కోత విధించారని సురేష్ రెడ్డి ఆరోపించారు.మొత్తంగా ఒక రైతు క్వింటాలకు ధాన్యంపై 133 రూపాయిలు నష్టపోతే పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే విజయ రమణారావు మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. రైస్ మిల్లర్లు గోదాం నిర్వాహకుల కుంభకోణాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేశామని త్వరలోనే కొన్ని రైస్ మిల్లులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎఫ్. సీ.ఐ నిబంధనలు పాటించని అధికారులు, రైస్ మిల్లర్లు, గోదాములపై భరతం పడతామన్నారు.వానాకాలం సీజన్ నుంచే రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని సురేష్ రెడ్డి అన్నారు. కొంతమంది రైస్ మిల్లర్లు నష్టపోవడానికి అధికారులదే బాధ్యతని అన్నారు.డిఫాల్ట్ రైస్ మిల్లులకు ధాన్యాన్ని ఎలా కేటాయిస్తారని అధికారులను ప్రశ్నించారు.అందరూ కలిసి రైతులనే ముంచుతున్నారని సురేష్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యేకు దమ్ము ధైర్యం ఉంటే నిజాయితీపరులే అయితే డిఫాల్ట్ రైస్ మిల్లర్లు గోదాములపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులను నిలువు దోపిడీ చేసిన కొందరు సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్ల భరతం పడతామని,రైస్ మిల్లర్ల కుంభకోణాన్ని వెలికితీసి కేంద్ర దర్యాప్తు సంస్థలు,న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లామని వారు వెల్లడించారు. త్వరలోనే పెద్దపల్లిలోని రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు.ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే చెప్పాలని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బండారి లత, ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండే శంకరయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు పెర్క రమేష్,నూనె మహేష్ పటేల్,వీరగోని కిరణ్ గౌడ్, దాసరి పూర్ణ చేందర్, వారికీళ్ల నాగభూషణం, అబ్బోజు రాజానందం,కారెంగుల హరిష్,ఈర్ల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి



- రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి...
- లాభసాటిగా ఉండే ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలి..
- అభివృద్ధి పథంలో వెనక్కేపల్లి సహకార సంఘం
- చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి..

**సైదాపూర్ (జనంసాక్షి):**
సైదాపూర్ మండలం వెంకే పల్లి సహకార సంఘం రైతుల పరస్పర సహకారం,సమిష్టి కృషితోనే సహకార సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని వెంకే పల్లి విశాల పరపతి సహకార సంఘం పిఏసి చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి అన్నారు.శుక్రవారం సొసైటీలో 66వ సర్వసభ్య సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారా రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి,సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం ఎరువుల కొరత లేకుండా చూసేందుకు సంఘం నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు.ప్రస్తుత కాలంలో లాభసాటిగా ఉండే ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న భూముల రీ సర్వే ద్వారా రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు.గ్రామాల్లో నిర్వహించే భూముల రీసర్వేకు రైతులందరూ సహకరించాలని వారు కోరారు.

అభివృద్ధి పథంలో వెనక్కేపల్లి సహకార సంఘం..

వెనక్కేపల్లి విశాల పరపతి సహకార సంఘం సాధించిన ప్రగతిని,భవిష్యత్తు ప్రణాళికలను సొసైటీ సీఈఓ శ్రీధర్ సర్వసభ్య సమావేశంలో చదివి వినిపించారు.సంఘం ఆస్తుల పెంపుదలలో భాగంగా ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటులో భాగంగా బొత్తలపల్లిలో కోటి యాభై లక్షల రూపాయల విలువగల ఎకరన్నర భూమిని,అలాగే బొమ్మకల్ గ్రామంలో 70లక్షల రూపాయల ప్రస్తుత విలువగల 20గుంటల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు ప్రకటించారు.రైతులకు అత్యాధునిక సేవలు అందించేందుకు గాను మూడున్నర కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతన సహకార సంఘం భవనం, బ్యాంకు నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం సొసైటీలో మూడు కోట్ల రూపాయల నగదు నిల్వలు ఉన్నాయని,సంఘం పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన సగర్వంగా ప్రకటించారు. ముఖ్యఅతిథిగా తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ భూమి సర్వే కోసం రెండు నుంచి మూడు టీములుగా స్పెషల్ టీం ఏర్పాటు చేశారు సర్వే అండ్ ల్యాండ్ రికార్డు డిపార్ట్మెంట్ తో సర్వే రికార్డ్ రోజుకు కొన్ని సర్వే నెంబర్లు చొప్పున సర్వే చేసి మ్యాప్ ను తయారు చేస్తారు భూమి హక్కుదారులతోపాటు అక్కడ ఉన్న నాలుగు వైపులా హద్దులో ఉన్న రైతుల సమక్షంలో సర్వేను కొనసాగిస్తారు ఒకే భూమిపై డబుల్ రిజిస్ట్రేషన్ భూమి రిజిస్ట్రేషన్ తప్పుడు ఫీల్డ్ లో ఉన్న భూమి కంటే పాస్ బుక్ లో ఎక్కువ కావడం మిావిలేషన్ చిక్కు లేకుండా ఈ సర్వే తో సరి చేయబడును సర్వేలో భాగంగా ప్రైవేటు భూమితో పాటు ప్రభుత్వ భూములను దేవదయ భూధాన్ అటవీ వాటి లెక్కలు కూడా సరి సరి చేయబడును అన్నారు ఈ కార్యక్రమంలో అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ,వెన్నంపల్లి సొసైటీ చైర్మన్ పతంగి రవీందర్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మాధవి,హార్టికల్చర్ ఏవో మధులిక,సర్పంచులు మునిపాల సునీతరవి,మునిగంటి స్వప్న,రాయిశెట్టి చంద్రయ్య,ఉడిగే విజయ,పోతరాజు భవిత,బాసరాజు రజిత,సంఘం డైరెక్టర్లు బొమ్మగాని రాజు గౌడ్,ములపాల రవి,చాడ ప్రకాష్ రెడ్డి,ప్రవీణ్ రావు,ఒలాద్రి మైపాల్ రెడ్డి,గుగులోతు లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య,సహకార సంఘ అధికారులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రజలు లేకుండానే గ్రామసభ



**కోనరావుపేట(జనంసాక్షి):**
మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ సెక్రటరీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది సభలో గ్రామ ప్రజలు లేకుండానే నాయకులతో కూడిన సభను నిర్వహించారు.గ్రామంలో అనేక సమస్యలు ఉండగా సమస్యలు పట్టించుకోకుండా వార్డ్ మెంబర్లు పలు రాజకీయ పార్టీ నాయకులతో కూడిన సమావేశం ఉండడంతో గ్రామ ప్రజలు పాలకవర్గము ఎటువంటి అభివృద్ధి చేయడం లేదని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.గ్రామసభ అంటే గ్రామంలోని ప్రజలను సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా చూపాలని అంటున్నారు.అదేవిధంగా గ్రామ సభలో సర్పంచ్ అధ్యక్షతన 12 వార్డులలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపాలని అటువంటిదేమి లేకుండా పోతూ తూతూ మంత్రంగా గ్రామసభ నిర్వహించారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా ఉండాలని కోరుకుంటున్నారు.

## ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు:కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ఎల్లారెడ్డిపేట, కిషన్‌దాస్‌పేటలో పల్లె దవాఖానాలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18, (జనంసాక్షి) :**
పల్లె దవాఖానాలతో ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేట (కిష్టంపల్లి)లో పల్లె దవాఖానాల ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా పల్లె దవాఖానాలు ప్రారంభించారు. పల్లె దవాఖానాలో నిర్మించిన గదులను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ పల్లె దవాఖానాల నిర్మాణంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ప్రతిరోజు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులకు వైద్య సేవలు అందిస్తారని వివరించారు. పిల్లలు, గర్భిణులకు క్రమం తప్పకుండా టీకాలు, ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సబేర బేగం, పిఏసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, సర్పంచ్ నరిసింహులు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్బర్ట్, ఈఈపీఆర్ సుదర్శన్‌రెడ్డి, ఇంచార్జీ తహశీల్దార్ రజిని, ఎంపిడిఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకల్‌లో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

**12,000 నగదు, 52 పేకాట కార్డులు స్వాధీనం**

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 18 ( జనంసాక్షి ) :**
బొమ్మకల్ గ్రామంలోని నేచర్ క్యూర్ హాస్పిటల్ సెప్టెంబర్ 18,శుక్రవారం కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనుముల నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీ చేయగా, పేకాట ఆడుతున్న వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి పేర్లు వాసిరి మల్లయ్య, ఆరెపల్లి విక్రమ్ కుమార్, ఐతం రవి, మంజుల, తిరుపతి, సాయవేణి, పరశురామ్ అని వెల్లడించారు.వారి వద్ద తనిఖీ చేయగా రూ.12,000 నగదు మరియు 52 పేకాట కార్డులు లభించాయి. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నగదు, పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.ఇకపై కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా జూదం, పేకాట లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనుముల నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కొనసాగుతుందని, అవసరమైన సందర్భాల్లో చట్ట ప్రకారం రౌడీషీట్ తదితర చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డ్ ఇందిరా నగర్ లో పెద్దపల్లి శాసనసభ్యులు ,ప్రభుత్వవిప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశానుసారం వారి సహాయ సహకారాలతో మున్సిపల్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ గరిగే శోభారాణి శ్రీనివాస్ ప్రజల ఇబ్బందులను గుర్తించి,పాత ట్రాన్స్ ఫార్మర్ తొలగించి యధా స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ శాఖ సిబ్బందిచే అమర్చారు.ఇట్టి ఫార్మర్ నిర్మాణ పనులకు సహకరించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజ్జన్న కు, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ కు విద్యుత్ శాఖ ఏఈ కి అయిదవ వార్డు కౌన్సిలర్ గరిగే శోభారాణి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గరిగే శోభారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐదవ వార్డును అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ఐదవ వార్డు ప్రజలు ఏ,సమస్య ఉన్న దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిగే శ్రీనివాస్,కుమార్ కిషోర్, చేపూరి రవీందర్ గౌడ్,ఆర్.ఎం.పి వైద్యులు,తాహేర్, వేణు,దేవేందర్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# అశోక్ నగర్ వినాయకుని దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, మేయర్, డిప్యూటీ మేయర్లు**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**
గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని అశోక్ నగర్ వినాయక మండపాన్ని శుక్రవారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర, దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో పాటు కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ గొట్టెముక్కుల ఉమారాణి వెంకటరమణ, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు కేంద్ర మంత్రి బండి సంజయ్, మేయర్, డిప్యూటీ మేయర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నగరంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, వైభవంగా జరిగేలా నిర్వాహకులు తీసుకుంటున్న ఏర్పాట్లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వినాయక కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లపై 11వ వార్డులోసర్వే



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్,పరిధిలోని 11వ వార్డు శాస్త్రి నగర్ లో శుక్రవారం చేయూత పింఛన్ ల సర్వేలో భాగంగా ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి అర్హులైన పెన్షన్ దారుల వివరాలను,కుటుంబ పరిస్థితులను మున్సిపల్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ సిబ్బంది సర్వే నిర్వహించిన అనంతరం అర్హులకు పింఛన్లు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కల్వల శంకరమ్మ ఓదే లు,వార్డ్ ఆఫీసర్,సాయికుమార్, తిరుపతి, బిల్ కలెక్టర్,న్యా తరిరాజ్ కుమార్,లంక రఘు,తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం ప్రకటన

**పలు గణనాథులను దర్శించుకున్న వెలిచాల రాజేందర్‌రావు దంపతులు**

**కరీంనగర్ బ్యూరో సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కరీంనగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన తన సతీమణి రేఖతో కలిసి నగరంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట జ్యోతినగర్‌లోని హనుమాన్ సంతోష్ మాత ఆలయంలో గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రకాశం గంజు, కోతిరాంపూర్, వెంకటేశ్వర కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, భారత్ టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకున్నారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు రాజేందర్‌రావు దంపతులకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ... కరీంనగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. నగరంలో వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**అన్నదాన కార్యక్రమం ప్రారంభం**

బి హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వెలిచాల రాజేందర్‌రావు ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించారు. భక్తులు, మండప నిర్వాహకులతో ఆయన ముచ్చటించారు.

**హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం ప్రకటన ..**

జ్యోతినగర్‌లోని హనుమాన్ సంతోష్ మాత ఆలయంలో పునర్నిర్మాణం చేపడుతున్న హనుమాన్ ఆలయానికి తమ వంతు సహాయంగా రూ.5 లక్షల విరాళం అందిస్తామని వెలిచాల రాజేందర్‌రావు - రేఖ దంపతులు ప్రకటించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ... సంతోష్ మాత ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం ప్రకటించడంపై స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేందర్‌రావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కార్పొరేటర్లు పడాల శ్రీజ అజయ్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, ఆకుల నందిని ఉదయ్, కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ నిమ్మల అంజన్న, ఆకుల ప్రకాష్, వేల్పుల వెంకటేష్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, సముద్రాల రమణారావు, అనంతుల రమేష్, తిప్పారపు శ్రీనివాస్, బోనాల అశోక్, కొలిపాక కనకరాజు, కర్రె పావని, వెలిచాల యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, పోరండ్ల రమేష్, పెద్దపల్లి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రజా ప్రభుత్వ నాయకులు ఘన సన్మానం

**కథలాపూర్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ ఘనంగా సత్కరించారు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన గుండు విజయ్ కుమార్ (తండ్రియాల )తో పాటు, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న టి. మధు కుమార్ (పీజీహెచ్ఎం, బొమ్మెన), కె. శ్రీనివాస్ (పీఎస్‌హెచ్ఎం, పోతారం), టి. శ్రీనివాస్ (ఎస్జీటీ, దుంపేట), ఎమ్.సాయిరెడ్డి (ఎస్జీటీ, బొమ్మెన), పి. రవి (ఎస్జీటీ, పోసానిపేట)లను ఆమె శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ మాట్లాడుతూ. సమాజ నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. మన మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విధి నిర్వహణ చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉత్తమ అవార్డులను కైవసం చేసుకోవడం కథలాపూర్ మండలానికే గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. అవార్డులు సాధించిన ఉపాధ్యాయులు మిగతా వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, రాబోయే రోజుల్లో మరింత మంది ఉపాధ్యాయులు ఇలాంటి ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దులూరు సర్పంచ్ ఎండి రజియాబేగం అజీమ్ వేములవాడ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసోజీ వంశీ లింగరావు ఎండి రెహన్ వార్డు మెంబర్ లైశెట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ జిల్లా ఆసుపత్రి అధికారులతో సమీక్ష నిర్వహించిన బోధన్ ఆర్డీవో విజయ కుమారి

**బోధన్, సెప్టెంబర్ 18 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రి అధికారులతో శుక్రవారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆసుపత్రిలోని వసతులను మెరుగుపరుచుకునే క్రమంలో సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విద్య, డీసీహెచ్ఎస్ జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ రావు, సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, బోధన్ తహశీల్దార్ పి. విఠల్, డాక్టర్ సమత, మునిసిపల్ సిబ్బంది మరియు వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు





## మారుతీ నగర్ మహాగణపతిని దర్శించుకున్న సీపీ గౌష్ ఆలం

### ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్

హుజురాబాద్, సెప్టెంబర్ 18(జనం సాక్షి ) హుజురాబాద్ పట్టణంలోని మారుతీనగర్ లో ఏర్పాటు చేసిన మహాగణపతిని కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుడు రాకేష్ శర్మ వేద ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందించారు. మహాగణపతిని దర్శించుకున్న సీపీ గౌష్ ఆలంను గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. గణపతి మండపం వద్ద చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. నిమజ్జనంలో ఎలాంటి అవరోధాలు లేకుండా నిర్వహించాలని సభ్యులకు సూచించారు. పోలీస్ శాఖ వారు అందించే సూచనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ వీ మాధవి, టౌన్ సీఐ టీ కరుణాకర్, రూరల్ సీఐ వీ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి రమేష్, నాయకులు నల్ల సుమన్, నల్ల బాలరాజు నిర్వాహకులు వినయ్, సతీష్, శ్రీనివాస్, శ్రీకాంత్, నరేష్, వరప్రసాద్, నవీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** మండలంలోని,ఐత్రాజుపల్లి గ్రామ,మెయిన్ చౌరస్తా వినాయకుని మండపం వద్ద, శుక్రవారం గ్రామానికి చెందిన దాసరి రాజిరెడ్డి దంపతులు అన్నవితరణ కార్యక్రమానికి 10116/-అందజేశారు. మిగతా దాతలు కూడా సహాయం అందజేయగా, దాదాపు 1000 మంది అన్నవితరణ కార్యక్రమం లో భక్తులు పాల్గొన్నారు. దాసరి రాజిరెడ్డి దంపతులకు విఘ్నేశ్వర కమిటీ తరుపున ఘన సన్మానం చేశారు. వీరికి వీరి కుటుంబానికి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ సర్పంచ్ దీకొండ భూమేశ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, విఘ్నేశ్వర కమిటీ అధ్యక్షులు నల్ల రాజేందర్ రెడ్డి,సెక్రటరీ ముల్గురి మహేష్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహా కుంకుమ పూజ మహోత్సవం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** పూసాల రోడ్ మనం గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా కుంకుమ పూజ మహోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కుంకుమ పూజలో పాల్గొన్నారు. కందుకూరి ఈశ్వర చారి ఆధ్వర్యంలో కుంకుమ పూజ పూజలు గణనాథుని మండపం వద్ద నిర్వహించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా మనం అసోసియేషన్ అధ్యక్షులు కొయ్యడ రమేష్, వార్డ్ కౌన్సిలర్లు గ రిగే శోభారాణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మునిగంటి స్వప్న సంతోష్

**సైదాపూర్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) కార్యక్రమాన్ని సైదాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల లో సర్పంచ్ మునిగంటి స్వప్న - సంతోష్ పాలక వర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతంలో భాగంగా మరియు విద్యార్థులు ఉచిత మరియు పౌష్టిక అల్పాహారం అందితేనే విద్య పట్ల ఏకాగ్రత మరియు ఆరోగ్యంగా ఉండగలరు అని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతే కాకుండా ప్రభుత్వ విద్య సంస్థల్లో , ప్రైవేట్ కు దీటుగా నాణ్యతా ప్రమాణాలు మరియు సౌకర్యాలు సమృద్ధిగా మెరుగు పడ్డాయని గ్రామస్తులు ఇట్టి విషయాన్ని గమనించి పిల్లలను ప్రభుత్వ బడులల్లో చేర్పించాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సారయ్య, వార్డు సభ్యులు అరుణ్ కుమార్, తిరుమలేశ్, అజయ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర నిధులతోనే కరీంనగర్ రూపురేఖలు మారాయి

## డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

## ప్రధాని మోడీ ఆశీస్సులు - కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో నగరానికి నిధుల వరద

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** నరేంద్ర మోడీ గత 25 సంవత్సరాల్లో ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా దేశానికి సేవ చేస్తూ, భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలిపారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో శుక్రవారం ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్ నగరానికి పెద్ద ఎత్తున నిధుల వరద కొనసాగుతూ, అభివృద్ధి పనులతో నగర రూపు రేఖలు మారాయన్నారు. కరీంనగర్ నగరానికి ఒక వైపు స్మార్ట్ సిటీ, అమృత్, యూఐడిఎఫ్, యూసిఐఎఫ్ నిధులతో పాటు రైల్వేస్టేషన్ ఆధునీకరణ, ఆర్ ఓ బి, సిఆర్ఎఫ్ లాంటి ఇన్ని రకాల నిధులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వం నుండి మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులు తెచ్చి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ లో 46 ప్రాజెక్టు పనులకు దాదాపు 40 ప్రాజెక్టులు పూర్తి కాగా 6 ప్రాజెక్టుల పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా నగరాభివృద్ధికి 934 కోట్ల నిధులు విడుదల అయిన మాట వాస్తవమన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల పనుల ద్వారా కరీంనగర్ నగర రూపు రేఖలు మారింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేస్తున్న నాయకులు ఈ విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మండి పడ్డారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉన్న ఏ ఒక్క నాయకుడైనా కరీంనగర్ నగర అభివృద్ధి కోసం ఆలోచన చేశారా? అని నిలదీశారు. కరీంనగర్ నగర తలాపున మానేరు డ్యాం ఉండి ప్రజలకు ప్రతి రోజు సురక్షితమైన తాగునీరు అందించాలని, కావాల్సిన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని, ఏ నాయకుడైనా ఆలోచన చేశారా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నుండి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమృత్ పథకాన్ని తీసుకొచ్చే వరకు ఏ నాయకుడైనా నగర ప్రజల శ్రేయస్సు పట్టింపు చేశారా అని మండి పడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నగర ప్రజల తాగునీటి కోసం అమృత్ పథకంలో 132 కోట్ల నిధులు తెచ్చి కొత్తగా ట్యాంకులు, పైపు లైన్, ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేసి ప్రజలకు తాగునీరు అందించడం, వికసిత్ భారత్ లక్ష్యంగా ఇన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండున్నర సంవత్సరాల కాలంలోనే కరీంనగర్ టూ హన్మకొండ జాతీయ రహదారి నిర్మాణం పనులు పూర్తయ్యాయని అన్నారు. ఎన్నో ఏళ్లు ఎంతో మంది మంత్రులు, నాయకులు ఉన్నారు కదా అభివృద్ధి పై ఎందుకు ఆలోచన లేదని ధ్వజమెత్తారు. జగిత్యాల - కరీంనగర్ రహదారికి అనుమతులు లభించాయని, త్వరలోనే పనులు ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో ఈ విధంగా కరీంనగర్ అభివృద్ధి చెందుతుందని, రాబోయే రోజుల్లో కరీంనగర్ నగర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని, పనులను వేగవంతంగా పూర్తి చేసి నగరాన్ని సుందర నగరంగా మారుస్తామని అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు సోమిడి వేణు, పొన్నం లక్ష్మి మొండయ్య, నాంపల్లి రేణుక శ్రీనివాస్, కర్రె పద్మ అనిల్, కో ఆప్షన్ సభ్యులు సర్దార్ బల్వీర్ సింగ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బండి ప్రశాంత్ దీపక్, బీజేపీ నాయకులు కటకం లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలం

**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలో జరగనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కొరకు నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ గౌస్ అలం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, వేగవంతంగా నిర్వహించేందుకు మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఏసీపీ శ్రీమతి మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి వసతి, లైటింగ్ ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం, పోలీసు శాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు కోరారు.

## వాలీబాల్‌లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**కరీంనగర్ కల్చరల్, సెప్టెంబర్ 18(జనం సాక్షి):** కరీంనగర్ అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల రేకుర్తిలోని కోట విద్యాసంస్థల్లో నిర్వహించిన వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలుర విభాగంలో పారమిత వరల్డ్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పదో తరగతి విద్యార్థులు జి.అభినవ్ యాదవ్, అభిశాంత్ యాదవ్, వనమాల విశ్వత్, తొమ్మిదో తరగతి విద్యార్థి కె.శివం మిలింద్ జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల తరఫున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ మాట్లాడుతూ..విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ నెల19న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న 70వ ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 కరీంనగర్ జిల్లా స్థాయి బాలుర వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాద్‌రావు అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రాకేశ్, వి.యు.ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సమన్వయకర్త జి.దీప్తిరాణి, వ్యాయామ ఉపాధ్యాయులు జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, కొత్తకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఆకస్మికంగా ఇప్పపెల్లి గ్రామం

## తనిఖీ కలెక్టర్ సత్య ప్రసాద్

**కథలాపూర్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం రోజున గ్రామ అభివృద్ధి పనులను సందర్శించడం జరిగింది. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘం భవనాన్ని పాఠశాలల్లోని వసతులను పర్యవేక్షించడం జరిగింది కలెక్టర్ తో గ్రామ సర్పంచ్ సాంబ నవీన్ మరియు మండలంలోని పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జోహార్ తెలంగాణ ఉద్యమకారుడా?

## గుడికందుల భూమిరెడ్డికి ఘన నివాళి

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 18(జనంసాక్షి )** ఆరెపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ఉపసర్పంచ్ గుడికందుల భూమిరెడ్డి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల ఇల్లంతకుంట మండల తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భూమిరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించిన ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు బట్టి చంద్రమౌళి, మండల నాయకులు కూనబోయిన లక్ష్మణ్, మహమ్మద్ సలీం, బొంబాయి రవి, వంగ జ్ఞానేశ్వర్, చల్ల నారాయణ తదితర ఉద్యమకారులు పాల్గొని నివాళులర్పించారు.



## సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ మహోత్సవం

**శ్రీ మహాలక్ష్మి మాతను కొలిచిన వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి**

**కుంకుమ పూజా .. సౌభాగ్యానికి ప్రతీక**

**సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రంగు శ్రీనివాస్ గౌడ్**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ మహోత్సవాన్ని చాలా గొప్ప వేడుకగా నిర్వహించడం జరిగింది. సంతోష్ నగర్ లోని సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించినటువంటి గణపతి మండపంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా కమిటీ అధ్యక్షులు రంగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కుంకుపూజా మహోత్సవం నిర్వహించడం మహాలక్ష్మి మాత కృపనేని, అమ్మవారిని కొల్వడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలిపారు. మహాలక్ష్మి మాతను వివిధ రూపాల్లో కొల్వడం జరుగుతుందని, వివిధ రూపాల్లో కొలిచిన వారికి తప్పనిసరిగా శుభఫలాలు కలుగుతాయని తెలిపారు. అమ్మవారి కృపా కటాక్షములు పొందడానికి ప్రత్యేకంగా తయారు చేసినటువంటి జ్యోతులతో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైదికుల కార్యక్రమం అనంతరం విశేష సంఖ్యలో విచ్చేసిన సుహాసినిలందరికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, పూజారి శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన భూములను పేదలకు పంచాలి

**సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి**

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సుమారు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు సీఎం ప్రకటించారని సిరిసిల్ల పట్టణ కమిటీ కార్యదర్శి పంతం రవి అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కబ్జాకు గురైన భూములను పేదలకు పంచాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ గడ్డం నగేష్ కు సి.పి.ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు కబ్జాకు గురి చేసిన వారి పేర్లతో సహా ప్రకటన చేయడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. భూమి కబ్జా చేసిన వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుని, అర్హులైన భూమిలేని నిరుపేదలకు, దళితులకు పంచాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గుంటి వేణు, సోమ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ చెల్లింపులతో విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభతరం

### కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ ఏ. విజేందర్ రెడ్డి



కా?ంనగర్ టౌన్, సెప్టెంబర్ 18, ( జనం సాక్షి) కరీంనగర్ సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు బిల్లులను సులభంగా, వేగంగా చెల్లించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ డిజిటల్ చెల్లింపు విధానాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. విజేందర్ రెడ్డి తెలిపారు. గతంలో బిల్ కలెక్షన్ కేంద్రాల వద్ద క్యూలో నిలబడి బిల్లులు చెల్లించాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ విధానంతో ఆ ఇబ్బందులు తొలగిపోయాయని చెప్పారు.గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ తదితర యాప్‌లతో పాటు భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ పరిధిలోని వివిధ బ్యాంకింగ్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చన్నారు. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ నుంచే కొద్ది నిమిషాల్లో బిల్లు చెల్లించవచ్చని తెలిపారు.అలాగే ఆండ్రాయిడ్ ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్ నుంచి టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యు ఎస్ సి నంబర్‌ను నమోదు చేసుకోవడం ద్వారా ప్రతి నెలా బిల్లు వివరాలను తెలుసుకోవడంతో పాటు చెల్లింపులు చేయవచ్చన్నారు. డిజిటల్ చెల్లింపులతో బిల్లు వివరాలు, చెల్లింపు సమాచారం డిజిటల్‌గా నమోదై పారదర్శకత, భద్రత పెరుగుతాయని పేర్కొన్నారు.కరీంనగర్ సర్కిల్‌లో ఆన్‌లైన్ చెల్లింపులు ఏటా పెరుగుతున్నాయని ఎస్ఈ తెలిపారు. 2024?25 ఆర్థిక సంవత్సరంలో 1,29,629 మంది ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించగా, 2025?26లో ఆ సంఖ్య 1,49,068 మందికి పెరిగిందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, దూర ప్రాంతాల వినియోగదారులకు డిజిటల్ చెల్లింపులు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని చెప్పారు. వినియోగదారులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని ఎస్ఈ విజేందర్ రెడ్డి కోరారు.



## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

### మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి: బలరాం

పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి బలరాం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే సరుకులను, కూరగాయలను, భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుదర్శన్, ప్రిన్సిపల్ సునీత, తదితరులు ఉన్నారు.



## శాంతియుతంగా వినాయక నిమజ్జనం నిర్వహించాలి

### ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు

సదాశివనగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) వినాయక చవితి వేడుకలు, నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసరావు ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక స్వామివారి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వివిధ గ్రామాల వినాయక ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగించకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించాలని పోలీసులు అవగాహన కల్పించారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసుశాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ శాంతి, సామరస్యం, సోదరభావంతో పండుగను జరుపుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్‌రావు, సదాశివనగర్ సీఐ ఎస్. వీరయ్య, ఎస్ఐ పుష్పరాజ్, తాడ్వాయి ఎస్ఐ నరేష్, గాంధారి ఎస్ఐ ఎం. మహేందర్, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రాజు గురుస్వామితో పాటు సర్పంచులు, దాతలు, భక్తులు, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ ప్రజలకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెస్టివల్ కు

### ఎంపికైన అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థులు

ఆవిష్కరింప చేయవచ్చని వారు చెప్పారు. విద్యార్థులు తప్పనిసరిగా వైజ్ఞానిక శాస్త్రం పై పట్టు సాధించాలని, వివిధ సందర్భాలలో నిర్వహిస్తున్నటువంటి పోటీ పరీక్షలలో సైతం పాల్గొనాలని, రోబోటిక్స్ శాస్త్రానికి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి దగ్గర సంబంధం ఉన్నదని, సైన్స్ లోని విషయాలను విశ్లేషణాత్మకంగా నేర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామా పోటీలలో పాఠశాలకు చెందిన మాన్యశ్రీ పటేల్, ఎన్.ఇషిత, ఈ.శ్రీకర్ రెడ్డి, ఎం.ఆద్య, ఎం.ఈశానా, వై శృతిజ్ఞ, 7వ తరగతి కి చెందిన వారు. ఇందులో ఎన్. రేహాంశ్ సాయి, సిహెచ్.రెహాన్ కార్తికేయ ప్రథమ స్థానంలో నిలిచారని, త్వరలో హైదరాబాద్లో నిర్వహించబోయేటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని వారు చెప్పారు. రాష్ట్ర సాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అద్భుతమైనటువంటి విజయాలను నమోదు చేయాలని, జాతీయ స్థాయికి సైతం ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనంసాక్షి: నిజామాబాద్ జిల్లాలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను హనుమాన్ జంక్షన్ దగ్గర గల మహనీయుల పార్క్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) భుజంగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దర్పనం దేవేందర్, జిల్లా మేదర అధ్యక్షులు,సురునీడ పోషాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్ తదితరులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెదురు ఆధారిత వృత్తులపై ఆధారపడిన మేదర వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు వెదురుతో తయారు చేసిన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రోజువారీ జీవితంలో సాధ్యమైనంత వరకు వెదురు వస్తువులను ఉపయోగించడం ద్వారా వెదురు వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెదురు ఉత్పత్తులు, మేదర వృత్తి ప్రాధాన్యత, వృత్తిదారుల సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.

## బంజారా జాతి అభ్యున్నతికి

# కలిసికట్టుగా పోరాడుదాం

### మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలి

### గిరిజన నేత మాజీ మంత్రి రవీందర్ నాయక్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనంసాక్షి: బంజారా జాతి అభ్యున్నతికి బంజారా లు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని గిరిజన నేత మాజీ మంత్రి రవీందర్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంజారా జాతి ఎస్టీలుగా గుర్తింపు పొంది 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం ఎంతో సంతోషం కలిగిందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు ఎంతో వ్యత్యాసం ఉందని కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు ఉన్నత పదవులను అధిరోహిస్తున్నారని ఆయన అన్నారు. బ్రిటీష్ కాలంలో బంజారాలను నేర ప్రవృత్తి గల వ్యక్తులుగా పరిగణించాలని భారతదేశ స్వతంత్రం తర్వాత మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ తమకు ప్రత్యేక గుర్తింపునివ్వడం అర్హించదగ్గ విషయమని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని అచ్చంపేటలో నిర్మించడానికి ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అన్నారు. ఆ విధంగా బంజారాలు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అదేవిధంగా తండాలలో గిరిజనులకు ఎలాంటి సౌకర్యం లేనందున గిరిజన రెవిన్యూ తాండగా మార్చాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా నుండి బంజారా భారత్ స్లోగన్ ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా ప్రతినిధులు శివలాల్ బాబూరావు డాక్టర్ బిలోజి నాయక్, హరి సింగ్ బంజారా విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకూడదు: అదనపు కలెక్టర్ భుజంగరావు

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, సన్నాహక సమావేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనంసాక్షి: ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో శుక్రవారం సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహించనున్న నిర్వాహకులతో సన్నాహక సమావేశం, శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.



నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూర్చుస్తామని. అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట గోడౌన్లకు తరలించేలా తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగుబాయి, తూనికలు కొలతల శాఖ అధికారి షుజాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

### నిజామాబాద్‌లో విజయవంతంగా కొనసాగుతున్న

# స్టార్ హెల్త్ ఉచిత ఆరోగ్య సేవా కేంద్రం..

### 3,800 మందికి పైగా లబ్ధి




**నిజామాబాదు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనం సాక్షి:** నిజామాబాద్‌లోని ప్రగతి నగర్‌లో స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య చికిత్సలయం నిజామాబాద్‌లో విజయవంతంగా కొనసాగుతున్న స్టార్ హెల్త్ ఉచిత ఆరోగ్య సేవా కేంద్రం. ఇప్పటి వరకు 3,800 మందికి పైగా లబ్ధిపొందారు. నిజామాబాద్‌లోని ప్రగతి నగర్‌లో స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య సేవా కేంద్రానికి స్థానికుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు ఈ కేంద్రాన్ని 3,800 మందికి పైగా ప్రజలు సందర్శించి, సకాలంలో వైద్య సేవలను అందుకున్నారు. పిరమల్ స్వాస్థ్య భాగస్వామ్యంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (ఆూఖీ) కింద నడుస్తున్న ఈ క్లినిక్ ద్వారా స్థానిక కుటుంబాలకు నివాస ప్రాంతాలకే సమీపంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటు లోకి వచ్చాయి. ఇక్కడ రోజూ సగటున 15కి పైగా విజిటర్స్ నమోదవు తుండగా, ముఖ్యంగా 40 నుంచి 80 ఏళ్ల వయస్సు గల వృద్ధులు, మధ్య వయస్కులు ఈ సేవలను ఎక్కువగా సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో ఎంబీబీఎస్ డాక్టర్ల ఉచిత కన్సల్టేషన్లతో పాటు మధుమేహం, హైపర్‌టెన్షన్ వంటి దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సెంటర్‌లో 1,900 మందికి పైగా మధుమేహం, 2,700 మందికి పైగా హైపర్‌టెన్షన్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే, 1,900 మందికి పైగా ల్యాబరేటరీ పరీక్షలు, 3,300కి పైగా ఫార్మసీ సేవలతో పాటు అర్హులైన వారికి 150కి పైగా న్యూమోకాకల్ టీకాలను ఉచితంగా అందించారు. హైపర్‌టెన్షన్, జ్వరం, మధుమేహం వంటి సర్వసాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన ఔషధాలు, హెల్త్ కౌన్సిలింగ్ సకాలంలో అందుతుండటంతో స్థానికులు ఎంతో ఊరట పొందుతున్నారు. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఱ ఛత్తీస్‌గఢ్) శ్రీనివాస్ కేబీబీ మాట్లాడుతూ స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను మరింతగా అందుబాటులోకి తేవాల్సిన అవసరాన్ని నిజామాబాద్‌లోని ఆరోగ్య సేవా కేంద్రానికి లభిస్తున్న స్పందన చాలా బాగుందన్నారు. ఈ సెంటరులో ప్రతి రోజు సగటున 15కి పైగా విజిట్స్ నమోదవు తున్నాయి. తరచుగా 40 నుంచి 80 ఏళ్ల వయస్సు వారు సందర్శి స్తున్నారు. సాధారణంగా హైపర్ టెన్షన్, మధుమేహం మరియు జ్వరంలాంటి ఆరోగ్య సమస్యల కోసం సంప్రదిస్తున్నారు. ఉచిత కన్సల్టేషన్లు, స్క్రీనింగ్స్, డయాగ్నొస్టిక్ టెస్టులు మరియు ఔషధాల ద్వారా నివాస ప్రాంతాలకు సమీపంలోనే ఆరోగ్య సంరక్షణ సేవలు సకాలంలో అందేలా మేము తోడ్పాటు అందిస్తున్నాం అని తెలిపారు. దేశవ్యాప్తంగా మా ఆరోగ్య సేవా కేంద్రాలు 1.5 లక్షల మందికి పైగా ప్రజలకు చేరువయ్యాయి. ప్రాథమిక మరియు ప్రివెంటివ్ ఆరోగ్య సంరక్షణ సేవలను మరింత అందుబాటులోకి తేవడంపై మేము ప్రధానంగా దృష్టి పెడుతున్నాం" అని తెలిపారు. స్టార్ హెల్త్ సంస్థ దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల్లో 32 ఆరోగ్య సేవా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1.5 లక్షల మందికి పైగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చింది. కేవలం నిజామాబాద్‌లోనే కాకుండా ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో కూడా ఈ సీఎస్ఆర్ సేవలను విస్తరించింది. పట్టణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో వైద్య సేవలందని వర్గాలకు ప్రాథమిక మరియు ప్రివెంటివ్ ఆరోగ్య సంరక్షణను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆరోగ్య సేవా కేంద్రం నిర్వహణ మరియు సేవలకు సంబంధించి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేబీబీతో పాటు, తెలంగాణ రీజినల్ హెడ్ సురేష్, క్లినిక్ డాక్టర్ సాయి చరణ్, అలాగే స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పీఆర్ఓ తేజస్వి బండారి తదితరులు పాల్గొన్నారు.



### ఎఫ్ పి ఓ సభ్యత్వంతో రైతులకు సమష్టి ప్రయోజనాలు

### రైతులు ముందుకు రావాలి

### సదాశివనగర్ పి.ఎ.సి.ఎస్ ఛైర్మన్ కమలాకర్ రావు

**సదాశివనగర్, సెప్టెంబర్18 (జనంసాక్షి):** రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ( ఎఫ్ పి ఓ) ప్రోత్సహిస్తున్నాయని సదాశివనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వర్కల్ కమలాకర్ రావు తెలిపారు. ఎఫ్ పి ఓల ద్వారా రైతులు సమష్టిగా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు, విక్రయాలు చేసుకోవడంతో పాటు ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ అవసరాలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎఫ్ పి ఓ లో సభ్యత్వం పొందడం ద్వారా రైతులు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న వివిధ అవకాశాలను వినియోగించుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యక్తి గతంగా కాకుండా సమూహంగా పనిచేయడం వల్ల ఉత్పత్తుల మా ర్కెటింగ్, కొనుగోలు తదితర అంశాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు. సదాశివనగర్ పిఎసిఎస్ పరిధిలోని రైతు లందరూ ఎఫ్‌పిఓలో సభ్యత్వం తీసుకుని సంస్థ ద్వారా అందుబాటు లోకి వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కమలాకర్ రావు కోరారు. ఈ సందర్భంగా గురువారం రూ.2,000 సభ్యత్వ రుసుము చెల్లించి ఎఫ్ పి ఓ లో సభ్యత్వం పొందిన రైతులకు బాండ్ల ను అందజేశారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు గాదారి బాల్‌రెడ్డి, ఒంటరి చిన్న రాజిరెడ్డి, మర వెంకట్‌రెడ్డి, గాదారి నర్సారెడ్డి, కుప్రి యాల చిన్న బాబయ్య, సెక్రటరీ విగ్నేష్ గౌడ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### జిల్లా మహిళా శక్తి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

### జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనంసాక్షి:** మహిళా శక్తి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా మహిళ అభివృద్ధి సాధికారత సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా అదనపు కలెక్టర్ భుజంగారావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఐ డి ఓ సి మీటింగ్ హాల్ నందు మహిళా శక్తి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భుజంగారావు మాట్లాడుతూ... ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న ఉల్లాస్ లో 31 702 మంది నిరక్షరాస్యులని అక్షరాస్యులుగా తీర్చిదిద్దటం ఎన్ ఐ ఓ ఎస్, ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు అభ్యాసకుల సమీకరణ పరీక్షకు హాజరు లక్ష్యసాధన పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఫీల్డ్ సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లాకి కేటాయించిన 37, 702 లక్ష్యాన్ని సాధించే విధంగా అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భుజంగరావు , సాయన్న పి డి డి ఆర్ డి ఏ, మధుసూదన్ ఏ పి డి డి ఆర్ డి ఏ, డి పి ఎ లు, ఏ పీ ఎం లు , సీసీలు, అధ్యక్షులు ఐకెపి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు ఘన సన్మానం



**సదాశివనగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన శ్రీ వినాయక అన్నదాన కార్యక్రమం, నిమజ్జన ఊరేగింపులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పోలీసు అధికారులను ఉత్తునూర్ గ్రామానికి చెందిన మెడికల్ వెంకట్రావు, యువజన సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ శ్రీనివాస్‌రావు, సీఐ వీరయ్య, ఎస్ఐ పుష్పరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పోలీసులు అందించిన సహకారాన్ని వెంకట్రావు, యువజన సభ్యులు అభినందించారు. అనంతరం పోలీసు అధికారులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలు పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జన ఊరేగింపులో నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.

# కామారెడ్డి క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం..

### క్రీడా రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ఇందిరాగాంధీ స్టేడియం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 18 (జనంసాక్షి)** గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియంతో పాటు చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణా లను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను షబ్బీర్ అలీ ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. అందుకే రాష్ట్రంలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో క్రీడా రంగానికి ప్రాధాన్యత పెరుగుతోందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు యువతకు మెరుగైన శిక్షణ, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన వేదిక, శిక్షణ, సదుపాయాలు లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకురాగలరని పేర్కొన్నారు. కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే వివిధ క్రీడల్లో ఏడాది పొడవునా శిక్షణ పొందేందుకు క్రీడాకారులకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కామారెడ్డి యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ప్రియాంక సంతోష్, వనిత రామ్మోహన్, అంజాద్, వాజీద్, మజీద్, సిద్ధిఖీ, గణేష్, చిట్టిబాబు, భూపతి, సత్యం, సొసైటీ ఛైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, వైద్య కిషన్, నౌసిలాల్, గణేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ పున్నమి రాజేశ్వర్, వార్డు ప్రజలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కామారెడ్డి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : షబ్బీర్ అలీ

**15, 16వ వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు - పలు సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన.,**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**
కామారెడ్డి పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని 15, 16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వివరించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయా వార్డుల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు, ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణ అభివృద్ధి తన వ్యక్తిగత బాధ్యతగా భావిస్తున్నానని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు మెరుగుపడినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన సమయంలో ఈ ప్రాంత ప్రజలతో ఏర్పడిన అనుబంధం కారణంగా కామారెడ్డి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కామారెడ్డి ప్రజలు ముఖ్యమంత్రికి ఇచ్చిన ప్రేమ, ఆదరణను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, చెరువుల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, క్రీడా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని షబ్బీర్ అలీ వివరించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇచ్చినట్లు పేర్కొన్నారు.అలాగే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు మద్దతు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్యా?వైద్య రంగాల బలోపేతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని షబ్బీర్ అలీ అన్నారు. 15, 16వ వార్డుల్లో ప్రారంభించిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ప్రియాంక సంతోష్, వనిత రామ్మోహన్, అంజాద్, వాజీద్, మజీద్, సిద్దికి, గణేష్, చిట్టిబాబు, భూపతి, సత్యం, సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, మోహనరెడ్డి, వైద్య కిషన్, నౌసిలాల్, గణేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పున్నమి రాజేశ్వర్‌తో పాటు వార్డు ప్రజలు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో 13 సీసీ కెమెరాలు ప్రారంభం

**ప్రజల భాగస్వామ్యంతో గ్రామ భద్రతకు సాంకేతిక బలం: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1(జనంసాక్షి )**
బాన్సువాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామంలో గ్రామ పాలకవర్గం, యువత, ప్రజల సమన్వయంతో ఏర్పాటు చేసిన 13 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రారంభించారు. కోనాపూర్ సర్పంచ్ ఎల్లగొని కిష్టవ్వ, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డితో కలిసి ఎస్పీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం కోనాపూర్ గ్రామం తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. పోలీసులు, ప్రజలు కలిసి పనిచేస్తే గ్రామాల్లో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ప్రవేశ?నిష్క్రమణ మార్గాలు, ముఖ్య కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు. నేరాలు జరగకుండా ముందస్తు నిరోధక చర్యగా సీసీ కెమెరాలు పనిచేయడంతో పాటు, నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని చెప్పారు. నిందితుల కదలికలు, ప్రయాణ మార్గాలు, నేరానికి సంబంధించిన ఇతర వివరాలను గుర్తించడంలో సీసీ కెమెరాల దృశ్యాలు పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు సహా ప్రతి ఒక్కరికీ సురక్షిత వాతావరణం కల్పించడంలో సాంకేతిక నిఘా వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.కోనాపూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఇతర గ్రామాలు కూడా తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాన్సువాడ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహా వృక్షంగా మాదిగ మహిళా సమాఖ్య ఎదగాలి

**మాదిగ మహిళా సమాఖ్య సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్ల పద్మ పిలుపు**

**నిజామాబాదు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనం సాక్షి:**
మూడు దశాబ్దాల కిందట నాటిన విత్తనమే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) నేడు మహా వృక్షంగా ఎదిగిందని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం ద్వారా ఎబీసీడీ వర్గీకరణ సాధించడం మాదిగ జాతి చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే చారిత్రక ఘట్టమని మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్ల పద్మ పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేవలం మాదిగ ఉపకులాల మహిళలే కాకుండా అన్ని వర్గాలలో అట్టడుగున ఉన్న మహిళలందరికీ ఈ వేదిక అండగా నిలుస్తుందని ఆమె తెలిపారు.మహిళా సమాఖ్య విభాగాన్ని మరింత పటిష్టం చేసి ప్రజాక్షేత్రంలో ఒక మహా వృక్షంలా తయారు చేయడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని గుమ్ముట్ల పద్మ పిలుపునిచ్చారు.ఈ మహా యజ్ఞంలో మహిళలంతా పట్టుకొమ్మల్లా నిలబడి మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలోనే నేడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూలాంగ్ వద్ద గల సందీప్ గార్డెన్‌లో మాదిగ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సదస్సును అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమానికి మాదిగ మహిళా సమాఖ్య జాతీయ, రాష్ట్ర అధ్యక్షులతో పాటు జాతీయ, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా, విశిష్ట అతిథులుగ మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేయనున్నట్లు ఆమె వివరించారు.నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళుతూ, అన్ని రంగాల మహిళలకు పాలకులు అండగా నిలవాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సులో పలు కీలక తీర్మానాలు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ మహిళా సదస్సు వేదికగా మహిళల హక్కులు, సమస్యల పరిష్కారంపై దిశానిర్దేశం చేయడంతో పాటు, నూతన మాదిగ మహిళా సమాఖ్య జిల్లా కమిటీని కూడా పెద్దల సమక్షంలో అధికారికంగా ప్రకటించనున్నట్లు గుమ్ముట్ల పద్మ తెలిపారు. జిల్లాలోని మహిళలంతా ఈ సదసుకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా గొట్టిముక్కుల

**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సమిష్టిగా కృషి చేయాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**
దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలను ఆయన అభినందించారు.గ్రామంలో కమ్యూనిటీల వారీగా స్టీల్ ప్లేట్లు, గ్లాసులు కొనుగోలు చేసి శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో వినియోగించేలా చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ కలెక్టర్‌కు వివరించారు. దీంతో పేపర్, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని తగ్గిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీకి అందజేసేలా ప్రజలను ప్రోత్సహిస్తూ, వాటిని తీసుకువచ్చే వారికి ప్రోత్సాహకంగా స్టీల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఐకేపీ సంఘ భవనంలో కమ్యూనిటీ కార్యక్రమాల కోసం వినియోగించేందుకు ఓ దాత 300 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.

**ఆరు మహిళా సంఘాలకు రూ.కోటి రుణాలు**
కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ ద్వారా ఆరు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద మొత్తం రూ.కోటి రుణాలను మంజూరు చేశారు. రుణాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంఘాల ప్రతినిధులకు అందజేశారు. రుణాలను సద్వినియోగం చేసుకుని ఆదాయాభివృద్ధి కార్యకలాపాలు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళా సంఘాలకు సూచించారు.

**ప్లాస్టిక్‌కు నో చెప్పండి**
కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక్కరి బాధ్యత కాదని, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నీరు, నేల, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు."ప్లాస్టిక్‌కు నో చెప్పండి.. వ్యాధులను నివారించండి.. నీరు, నేల, పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. గొట్టిముక్కుల గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ మరింత మందిని భాగస్వాములను చేయాలని సూచించారు.

**విద్యార్థులతో అవగాహన కార్యక్రమం**
ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్లాస్టిక్ నివారణపై ప్రదర్శించిన స్కిట్‌ను కలెక్టర్, అధికారులు అభినందించారు.
అనంతరం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ప్రతి ఇంటికి జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా పునర్వినియోగ జూట్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు.
కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్డీఏ పీడీ దామోదర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, డీఎల్‌పీఓ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

